# Talking about One's Friend

• చాలా మంది స్నేహితులు ఉన్నారని చెప్పడానికి...

"I have many friends" అని చెప్పొచ్చు. దీనికి బదులుగా "I have a lot of friends" అని కూడా చెప్పొచ్చు.

**Error:** I have much friends. **(wrong)**
I have many friends. **(correct)**

**Reason:** "much" అనే పదం 'చాలా' అని లేదా లెక్క పెట్టలేని వాటి గురించి చెప్పేటప్పుడు వాడాలి. లేదా లెక్క పెట్టగలిగే వాటి గురించి చాలా అని చెప్పడానికి "many" అనే పదాన్ని వాడాలి.

• స్నేహితులు కలిగి ఉండటం అదృష్టం అని చెప్పడం...

"Fortunate" అనే పదానికి అదృష్టం అని అర్థం. చాలా మంది స్నేహితులున్నందుకు అదృష్టవంతుడు అని చెప్పడా నికి "I am fortunate to have many friends" అని చెప్పొచ్చు.

**Error:** I am fortunate for having many friends. **(w)**
I am fortunate to have many friends. **(c)**

**Reason:** కలిగి ఉంది అనే అర్థంతో "have"అనే పదాన్ని వాడేటప్పుడు దానికి "ing" కలుపకూడదు.

• ప్రియమైన స్నేహితుడు ఎవరో చెప్పడం...

"My best friend is Ravi" అని చెప్పొచ్చు.

**Error:** My most best friend is Ravi. **(w)**
My best friend is Ravi. **(c)**

**Reason:** "best" అనేది "good" అనే adjective కు superlative degree. దీనికి ముందు "most" అనే పదాన్ని వాడకూడదు.

• చిన్ననాటి నుంచి స్నేహితుడు అని చెప్పడం.

"Since" లేదా "from" అనే పదానికి 'నుంచి' అని అర్థం. స్నేహితుడు చిన్నప్పుడు నుంచి తెలుసు అని చెప్పడానికి, "I have known him since/from childhood" అని చెప్పొచ్చు.

**Error:** I have known him for childhood. **(w)**
I have known him from/since childhood.**(c)**

**Reason:** నుంచి అని చెప్పడానికి "since" లేదా "from" ని వాడాలి. "for" అంటే కొంత కాలంగా అని అర్థం.

• చిన్నప్పటి నుంచి గాఢ స్నేహితులం అని చెప్పడం...



SAKSHI

**Error:** We are thick/close friends since childhood. **(w)**
We have been thick/close friends since childhood. **(c)**

**Reason:** ఒక సమయం నుంచి అని చెప్పేటప్పుడు"have been" ని వాడాలి, "is" ని వాడకూడదు.

- స్నేహితుడితో ఒకే స్కూల్లో చదివామని చెప్పడం...

"We studied together in the same school" అని చెప్పొచ్చు.
**Error:** We were studied together in the same school. **(w)**
We studied together in the same school. **(c)**

**Reason:** "studied" అనేది ఈ వాక్యంలో second form of the verb కాబట్టి దీనికి ముందు "were" ని వాడకూడదు.

- స్నేహితుడిది ఏ ఊరో చెప్పడం...

"He belongs to Kurnool" లేదా "He hails from Kurnool" లేదా "He comes from Kurnool" అని చెప్పొచ్చు.
**Error:** He belong to Kurnool. **(w)**
He belongs to Kurnool. **(c)**

**Reason:** "he" అనే పదం third person singular కాబట్టి దీని తర్వాత verb ని వాడేప్పుడు ఆ verb కి "s" ని కలిపి వాడాలి.

- స్నేహితుడు ఎలాంటి వాడో చెప్పడం...

"He is a very friendly person" అని చెప్పొచ్చు.
**Error:** He is a too friendly person.**(w)**
He is a very friendly person. **(c)**

**Reason:** "too" అనే పదానికి చాలా అని అర్థం కానీ ఈ పదాన్ని మనకు బాధ కలిగించే విషయాలకే వాడాలి.

**Eg:** It is too hot today. మంచి విషయాలకి"very" అనే పదాన్ని వాడాలి.

- స్నేహితుడ్ని ఎందుకు ఇష్టపడతామో చెప్పడం...

"I like him because he is a hardworking person" అని చెప్పొచ్చు.
**Error:** I am liking him because he is a hardworking person. **(w)**
I like him because he is a hardworking person. **(c)**

**Reason:** "like" అనే పదాన్ని verb గా వాడినప్పుడు దానికి "ing" ని వాడి "liking" అని వాడకూడదు.

• స్నేహితుడిలో ఉన్న మంచితనాన్ని అభినందిస్తున్నామని చెప్పడం...

"I admire his honesty" అని చెప్పొచ్చు.

**Error:** I admire his honest. **(w)**
I admire his honesty. **(c)**

**Reason:** "honest" అనేది adjective. "honesty" అనేది abstract noun. ఈ వాక్యంలో ఆ వ్యక్తిలో ఉన్న ఒక గుణాన్ని తెలియజేస్తున్నాము కాబట్టి "honesty" అనే పదాన్ని వాడాలి.

• అతనితో స్నేహం ఎంతో విలువైందిగా భావిస్తున్నట్టు చెప్పడం...

"I value his friendship a lot" అని చెప్పొచ్చు.

**Error:** I value his friendship more. **(w)**
I value his friendship a lot. **(c)**

**Reason:** చాలా అని చెప్పడానికి "a lot" అనే పదాన్ని వాడాలి. "more" ని వాడకూడదు. "more" అనే పదాన్ని రెండు విషయాలని పోటించేటప్పుడే వాడాలి.

• స్నేహితుడు కష్టసుఖాల్లో తనతోనే ఉన్నాడని చెప్పడం...

"He is always with me through thick and thin" అని చెప్పొచ్చు. "He is always by my side" అని కూడా చెప్పొచ్చు.

**Error:** He always with me through the thick and thin. **(w)**
He is always with me through the thick and thin. **(c)**

**Reason:** ఈ వాక్యంలో "he" అనేది subject. దీని తర్వాత "always" అనే పదాన్ని వాడక ముందు "is" ని వాడాలి.

• స్నేహితుడు చాలా సలహాలు ఇస్తాడని చెప్పడం...

"Advice" అనే పదానికి సలహా అని అర్థం. ఈ పదాన్ని రాసేటప్పుడు verb గా వాడితే "advise" అని noun గా వాడినప్పుడు "advice" అని రాయాలి. స్నేహితుడు మనకు చాలా విలువైన సలహాలు ఇస్తాడని చెప్పడానికి "He gives me a lot of valuable advice" అని చెప్పొచ్చు.

**Error:** He gives me a lot of valuable advices. **(w)**
He gives me a lot of advice. **(c)**

**Reason:** "advice" అనే పదానికి "s" కలిపి వాడకూడదు. ఎన్ని సలహాలు అయినా కూడా "advice" అనే వాడాలి, "advices" అని వాడకూడదు.

• కష్టసుఖాలను స్నేహితుడితో పంచుకుంటామని చెప్పడం...

"We share our happiness and sorrow with each other" అని చెప్పొచ్చు.

**Error:** We share our happiness and sorrow with one another. **(w)**
We share our happiness and sorrow with each other. **(c)**

**Reason:** "One another" అనే పదాన్ని ఇద్దరి కంటే ఎక్కువగా ఉన్న సందర్భంలో వాడాలి. "Each other" అనే పదాన్ని ఇద్దరు ఉన్న సందర్భంలో వాడాలి.

- ఎంత తరుచుగా స్నేహితుడిని కలుస్తామో చెప్పడం...

"Rarely" లేదా "hardly" అనే పదానికి 'అరుదుగా' అనే అర్థం. "often" లేదా "frequently" అనే పదానికి తరచుగా అని అర్థం. మేం అరుదుగా కలుస్తాం అని చెప్పడానికి "We rarely/hardly meet each other". మేం తరుచుగా కలుస్తాం అని చెప్పడానికి "We often/ frequently meet each other" అని చెప్పొచ్చు. మేం  వారానికి ఒకసారి కలుస్తామని చెప్పడానికి "We meet once in a week" అని చెప్పొచ్చు.

**Error:** We meet at least one time in a week. **(w)**
We meet at least once in a week. **(c)**

**Reason:** ఒకసారి అని చెప్పడానికి "once" అనే పదాన్ని వాడాలి. One time అని చెప్పకూడదు.

స్నేహితుల గురించి....

1. Do you have friends?
   How many friends do you have?
   I have many friends.
   I have a handful of friends.
2. Who is your best friend?
   May I know who your best friend is?
   My best friend is Ravi.
   Ravi is my best friend.
3. Since when have you known him?
   For how long have you known him?
   I have known him since childhood.
   We have been thick/close friends since childhood.
4. When did you befriend him?
   When did you meet him for the first time?
   I befriended him when I was in graduation.
   I met him for the first time when I was in school.
5. Where did you meet him for the first time?
   In which place did you meet him for the first time?
   I met him for the first time at my native place.
   I met him for the first time at a party.
6. Did you study together in the same school?
   Did you pursue graduation together?

SAKSHI

We studied together in the same school.
We pursued graduation together.

7. Where is he from?
   Which is his native place?
   He is from Nellore.
   He belongs to Nellore.
8. What does he do?
   What is he doing now?
   He is a software engineer.
   He is working in an MNC.
9. What type of family does he belong to?
   What is his family background?
   He belongs to a middle class family.
   He belongs to an agricultural family.
10. Are you close with his family?
    Do you mix up well with his parents?
    I am very close to all the members of his family.
    I mix up well with all the members of his family.
11. What type of person is he?
    How is he by nature?
    He is a very friendly person.
    He is very hard working by nature.
12. What quality do you like in him?
    I like him because he is so humble.
    I like his determination.
13. What do you admire in him?
    Can you tell me one aspect in him which you appreciate?
    I admire his personality.
    I always appreciate his positive attitude.
14. Why do you consider him as your best friend?
    Why have you chosen him as your best friend?
    I consider him as my best friend because he gives me a lot of advice.
    I consider him as my best friend because he is always there for me when I need.
15. How often do you meet?
    Do you spend a lot of time together?
    We meet at least once in a week.
    We spend a lot of time together.

*-English Academy*

SAKSHI